క్లుప్తంగా

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం



వేల్పూర్: మండలంలోని వాడిలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జైడి నాగధర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని భారీమెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీఏ సభ్యుడు రేగుల్ల రాములు, ఏఎంసీ వైస్ చైర్మన్ నల్ల రమేశ్, సర్పంచ్ గోపుమహేశ్, మాజీ సర్పంచ్ బొల్లి రాజేశ్వర్, ఎంపీటీసీ శ్రీనివాస్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు నివాళులు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రైతు సంఘం కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేశ్ మాట్లాడుతూ వ్యవసాయరంగానికి, ఆహార భద్రతకు స్వామినాథన్ చేసిన విశిష్ట సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, సిద్దల నాగరాజు, కుల్దీప్, రవి, రాజన్న పాల్గొన్నారు.

ధర్మసమాజ్ పార్టీ నాయకుల సంబురాలు



ఆర్మూర్‌టౌన్: ధర్మసమాజ్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా చెరుకు ప్రేమ్‌కుమార్ పేరును ప్రకటించడంతో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నాయకులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీలు 90శాతం మంది అణగారిన వర్గాల తరుపున ఎన్నికల్లో పాల్గొంటున్న ఏకైక పార్టీ ధర్మాసమాజ్ పార్టీ అనిఅన్నారు. ధర్మసమాజ్ పార్టీకి కేటాయించిన టార్చ్‌లైట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ మండల బాధ్యులు శ్రీనివాస్, శ్యామ్, నవీన్, కాన్షీరాం, దినకర్, కార్యాకర్తలు పాల్గొన్నారు.

క్రీడా ప్రాంగణం చదును



సాక్షి ఎఫెక్ట్..

బాల్కొండ: మండల కేంద్రంలోని క్రీడాప్రాంగణ స్థలం వివాదంలో ఉండటం పై గత ఆదివారం సాక్షి దినపత్రికలో 'క్రీడా ప్రాంగణం కిరికిరి ఎన్నాళ్లు' శీర్షికన కథనం ప్రచురించింది. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం క్రీడా ప్రాంగణం స్థలాన్ని చదును చేయడాన్ని ప్రారంభించారు. వేగంగా పనులు పూర్తి చేసి క్రీడాప్రాంగణం ఏర్పాటుచేస్తామని ఈవో రజనీకాంత్‌రెడ్డి తెలిపారు. క్రీడాప్రాంగణం ఏర్పాటు కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బీజేపీలో యువకుల చేరిక



ఎడపల్లి(బోధన్): ఎడపల్లి మండలంలోని తానాకలాన్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు చెందిన యువకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో మంగళవారం చేరారు. వారికి ప్రకాశ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోలా ఇంద్రకరణ్, బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ సూర కిరణ్, కిసాన్‌మోర్చా గుండా శ్రీనివాస్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు పార్మల్ భారత్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం


బోధన్: రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం తాలూకా శాఖ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని తహసీల్ కార్యాలయంని సంఘ భవనంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4 వరకు శిబిరం కొనసాగనుంది. నిజామాబాద్ నగరంలోని శ్రీనేత్రాలయ ఆస్పత్రి వైద్యులు శిబిరంలో కంటి వైద్య పరీక్షలు చేయనున్నారు. సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.



ఇందల్వాయిలో పూజలు చేస్తున్న యూత్‌క్లబ్ సభ్యులు



వాసవి కన్యకాపరమేశ్వరి..



సూర్యనగర్‌లో..



నగరంలోని గౌతంనగర్‌లో..

పూజలందుకుంటున్న జగన్మాత

- భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు
- మండపాల్లో కుంకుమార్చనలు, విశేష పూజలు



మహాలక్ష్మీనగర్ కాలనీలో..



పాంగ్రా బ్యాంక్‌కాలనీలో భజన చేస్తున్న మహిళలు

నిజామాబాద్ సిటీ/ఇందల్వాయి/సిరికొండ: దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. అమ్మవారి మండపాల్లో మంగళవారం కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అన్నదానం కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మూడోరోజైన మంగళవారం అమ్మవారు అన్నపూర్ణదేవి(చంద్రఘంట) అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. జిల్లా కేంద్రంలోని కిసాన్‌గంజ్ వాసవి కనక్యాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని 450 చీరలతో అలంకరించగా, భక్తులను విశేషంగా ఆకర్షించింది. ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భజన కార్యక్రమంలో గాయకురాలు స్వప్న బృందం ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. పాంగ్రా ఈస్ట్ బ్యాంక్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో దుర్గామాత 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం రాత్రి రెండుగంటల పాటు మహిళలు భజన చేశారు. ఇందల్వాయి మండలంలో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందల్వాయి, నల్లవెల్లి తదితర గ్రామాల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సిరికొండ మండలంలోని గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. కొండాపూర్‌లో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్, మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పూజలు చేశారు.



గణేశ్‌నగర్ కాలనీలో..



కొండాపూర్‌లో బీజేపీ నాయకుల పూజలు..

'దళితబంధు'పై రాద్ధాంతం సరికాదు

- ఎంపీపీ లతాకన్నీరాం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలో దళితబంధు దరఖాస్తుల అప్‌లోడ్ విషయంలో కొందరు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ఎవరిపై వివక్ష చూపకుండా 41 దరఖాస్తులు అప్‌లోడ్ చేశామని ఎంపీపీ లతాకన్నీరాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ అధ్యక్షతన మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, వైద్యారోగ్య, అటవీ, ఐకేపీ, ఐసీడీఎస్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎన్ఆర్‌ఈజీఎస్ తదితర శాఖల అధికారులు నివేదికలు చదివివినిపించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ.. మండలంలో 100 మందికిపైగా దళితబంధు లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేశారన్నారు. వారి దరఖాస్తులు అప్‌లోడ్ చేయడంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమేనని, మిగతా మండలాల్లో కంటే మన మండలంలోనే ఎక్కువ చేశామని పేర్కొన్నారు. ఎంపీడీఓ లింగం నాయక్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రభుత్వ పథకాలు ఆన్‌లైన్ చేయడం నిలిపేశామని తెలిపారు. హరితహారంలోభాగంగా బాడ్సి గ్రామశివారులో అటవీభూమిలో 5 ఎకరాల్లో మొక్కలు నాటించామన్నారు. పంచాయతీల్లో అటవీశాఖ భూమిలో మొక్కలు నాటడానికి స్థలం గుర్తిస్తే మొక్కలు నాటిస్తామని పేర్కొన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఖాజాఖుద్బుద్దీన్, కో ఆప్షన్ సభ్యుడు అజీమ్, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ లతాకన్నీరాం

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి



సిరికొండ: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. మంగళవారం మంత్రి ప్రశాంత్‌రెడ్డిని పరామర్శించేందుకు రాజన్న సిరిసిల్ల నుంచి వేల్పూర్ వెళ్తుండగా మార్గమధ్యలో స్థానిక ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్వగ్రామం చీమన్‌పల్లిలో కాసేపు ఆగి మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే విజయం అని కేటీఆర్ పేర్కొన్నారు. సర్పంచ్ పద్మ, రైతుబంధు సమితి కన్వీనర్ శివారెడ్డి, శ్రీనివాస్, రాజు, లింగారెడ్డి, రాజేందర్ కేటీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

అమలుకాని హామీలతో ప్రజలు మోసపోవద్దు



నిజామాబాద్‌నాగారం: పండుగ ఆఫర్లలా ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ మేనిఫెస్టోలను ప్రజలు నమ్మి మోసపోవద్దని బహుజన సమాజ్ పార్టీ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరడి లక్ష్మణ్ పేర్కొన్నారు. మంగళవారం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నోటును అదించి, ఓటు వేసి ప్రజలు బీఎస్పీతో నడువాలని కోరారు. నిజామాబాద్ అర్బన్‌లో అగ్రవర్ణాలకు చెందిన దోపిడీ, అక్రమాలకు పాల్పడే నాయకులను గెలిపించకుండా, బడుగు బలహీనర్గాలకు చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులను గెలిపించాలన్నారు. మాయావతి కలలు కన్న బహుజన రాజ్యం వచ్చేలా చూడాలని కోరారు. విలేకరుల సమావేశంలో మల్లేశ్, శ్యామ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు న్యాయం చేయాలి



సమ్మేళనంలో మాట్లాడుతున్న నాయకులు



పాల్గొన్న మాదిగ సంఘాల సభ్యులు

నిజామాబాద్‌నాగారం: జనాభా ధామాషా ప్రకారం ఏ,బీ,సీ,డీ వర్గీకరణచేసి మాదిగలకు న్యాయం చేయాలని అర్బన్ మాదిగ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ సిద్ధిరాములు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని సోనీ ఫంక్షన్‌హాలులో నిజామాబాద్‌లోని 54 మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అర్బన్ మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో నివసిస్తున్న మాదిగల కోసం 2 ఎకరాల స్థలంలో ప్రభుత్వమే మాదిగ భవన్ నిర్మించి ఇవ్వాలని, అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలలో నిరుపేద మాదిగలకి న్యాయం జరిగేలా చూడాలన్నారు. దళిత బంధును అర్హులైన మాదిగలకి అందించాలని, మహనీయులు సదాలక్ష్మి అమ్మ, సంత్ రావిదాస్ మహరాజ్, అన్న బాహు సాటే విగ్రహాలను హైదరాబాద్, నిజామాబాద్ నడిబొడ్డున నెలకొల్పాలన్నారు. సమావేశంలో అర్బన్ మాదిగ సంక్షేమ సంఘం కో-కన్వీనర్ కె రమేశ్, సుధాకర్, గైక్వాడ్ గంగాధర్, కాంబ్లె సాయి, బాబురావు, వినోద్ కుమార్, జి మహేశ్‌కుమార్, సత్యనారాయణ, రాజాగగన్, సీతయ్య, అనిత, సత్యనారాయణ, రాజమల్లు పాల్గొన్నారు.

చెరుకు రైతులను ఆదుకోవాలి

నిజామాబాద్‌రూరల్: చెరుకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీ పరిరక్షణ కమిటీ చైర్మన్ కొండెల సాయిరెడ్డి కోరారు. ఈ మేరకు న్యూఢిల్లీలోని కమిషన్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ సమావేశమందిరంలో వ్యవసాయ ధరల నియంత్రణ సంఘ సభ్యుడు రతన్ లాల్ జీ దాగాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



వినతిపత్రం అందజేస్తున్న కొండెల సాయిరెడ్డి

అన్నివర్గాల అభివృద్ధికి సహకారం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కృషితో అన్నివర్గాల అభివృద్ధికి సహకరిస్తానని నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన నివాసంలో సంజీవరెడ్డిని బోర్గాం(పి) విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అలాగే డివిజన్‌లోని ఏ కాలనీలోనైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈగ నర్సారెడ్డి, సంఘం సభ్యులు జగదేవచారి, రాజేశ్వర్, సురేశ్, గోపి, గంగాధర్, శాస్త్రి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



సంజీవరెడ్డితో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు

ప్రతి ఇంటికి పార్టీని తీసుకెళ్లాలి



సిరికొండ: వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడానికి పార్టీని ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కులాచారి దినేశ్‌కుమార్ సూచించారు. మండలంలోని గడ్కోల్, కొండాపూర్, తూంపల్లి, కొండూర్, పెద్దవాల్గోట్ గ్రామాల్లో బూత్‌స్థాయి ప్రముఖులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు సమాయత్తం కోసం ప్రతి గడపగడపను సందర్శించి పార్టీ గురించి తెలిసేలా వివరించాలని సూచించారు. పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పద్మారెడ్డి, మండలాధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేవైఎం మండలాధ్యక్షుడు రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇందల్వాయి: మండలంలోని చంద్రయాన్‌పల్లికి చెందని అనిల్ వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మంగళవారం పరామర్శించారు. రూ.25వేల ఆర్థిక సహాయం అందజేశారు.

పూల పండుగ.. ఉత్సాహం నిండుగా



బతుకమ్మ ఆడుతున్న ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు



సిరికొండలోని కామధేను కళాశాలలో..

నిజామాబాద్ సిటీ: ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జాములాయే చందమామా.. అంటూ మహిళలు పాదంపాదం కదుపుతూ బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు చేసుకుంటున్నారు. జిల్లాలో బతుకమ్మ వేడుకలను మహిళలు, యువతులు, చిన్నారులు ఐక్యతను చాటుతూ అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. నగరంలోని శ్రావ్యగార్డెన్‌లో ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో, సిరికొండ మండల కేంద్రంలోని కామధేను జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కామధేను కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనర్సయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

మంత్రి వేములకు పరామర్శ

నిజామాబాద్‌నాగారం: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్‌ముదిరాజ్ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మంగళవారం పరామర్శించారు. ప్రశాంత్‌రెడ్డి తల్లి మంజులమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనవెంట తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుల్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, బల్ల సత్తయ్యముదిరాజ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు శివకుమార్ ముదిరాజ్, బాల్కొండ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రసాద్, జిల్లా ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షుడు సతీశ్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అబ్బులు ముదిరాజ్, జిల్లా సంయుక్త కార్యదర్శి పిట్టల భూమయ్య ముదిరాజ్ తదితరులున్నారు.



మంజులమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బండ ప్రకాశ్

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపునకు సర్వే చేయాలి

- రాష్ట్ర కుష్టు నిర్మూలన జాయింట్ డైరక్టర్ డాక్టర్ జాన్‌బాబు

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): కుష్టు నిర్మూలనకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని, వ్యాధిగ్రస్తుల గుర్తించేందుకు సర్వే చేపట్టాలని రాష్ట్ర కుష్టువ్యాధి నిర్మూలన జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు ఆదేశించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) లో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన జాతీయ కుష్టు రోగుల నిర్ధారణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జాన్‌బాబు మాట్లాడుతూ.. రాగిరంగు మచ్చలు కలిగి ఉండి స్పర్శ లేకుండా ఉండడంతోపాటు ఆ మచ్చపై చెమట రాకుండా, వెంట్రుకలు మొలవకుండా ఉన్నటువంటి మచ్చను కుష్టు వ్యాధి మచ్చగా నిర్ధారించాలని అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలున్నట్లు అనుమానం ఉన్నవారిని ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, వైద్యాధికారిచే పరీక్షించి నిర్ధారించాలని ఆదేశించారు. కుష్టువ్యాధి, లక్షణాలపై ఆశ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. జాతీయ కుష్టు వ్యాధిగ్రస్తుల నిర్ధారణ కార్యక్రమాన్ని ఆశా కార్యకర్తలు ఏవిధంగా నిర్వహించారనే విషయమై అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీపీఎంవో వెంకటేశ్వరచారి, ఏపీఎంటీకే శ్రీనివాస్‌రెడ్డి, బీ.జోసెఫ్, చందర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌కుమార్, మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కుష్టు నిర్మూలన జాయింట్ డైరక్టర్ డాక్టర్ జాన్‌బాబు

20న మాలల మహాధర్నా

నిజామాబాద్‌నాగారం: తెలంగాణ రాష్ట్ర మాలసంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద 20వ తేదీన మాలల మహాధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు వినయ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మాలలందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలను రాజకీయ పార్టీలు మోసం చేస్తున్నాయని, ఐక్యంగా ఉండి పోరాటం చేయాలన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,400	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	56,610	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	25	50	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	60	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	80	100	చామగడ్డ	40	60
కొత్తిమీర	70	90	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	80	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మ్యాడ్-2023-(తెలుగు)- 1.30, 7.30 : తంతిరాం చాప్టర్-2-10.25
స్క్రీన్-2	చిన్నా(తెలుగు)-10.40 సగిలేటికథ(తెలుగు)-10.30 మధురపూడి గ్రామం(తెలుగు)-4.30 స్కంద(తెలుగు)-7.20 రాక్షసకావ్యం(తెలుగు)-10.30
స్క్రీన్-3	చిన్నా(తెలుగు)-1.30,4.30,7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	రాక్షసకావ్యం(తెలుగు)-1.05 మ్యాడ్(తెలుగు)-4.00 జవాన్(హిందీ)- 6.50 స్కంద(తెలుగు)-10.15
స్క్రీన్-2	పా పెట్రోల్(ఇంగ్లీష్)-1.20 స్కంద(తెలుగు)- 3.35 గాడ్(తెలుగు)-7.05 మ్యాడ్(తెలుగు)-10.00
స్క్రీన్-3	నీతునే నేను (తెలుగు)-12.00 మధురపూడి గ్రామం(తెలుగు)-2.45 పా పెట్రోల్(ఇంగ్లీష్)-5.05,7.20 సగిలేటి కథ(తెలుగు)-9.35
స్క్రీన్-4	తంతిరాం(తెలుగు)-2.20 చిన్నా(తెలుగు)-4.40 ది క్వారిస్ట్(ఇంగ్లీష్)-7.40 మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.15
దేవి	మ్యాడ్(తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్	నీతోనే నేను (తెలుగు)
లలితామహల్	యూనివర్సిటీ(తెలుగు)
విజయ్	స్కంద (తెలుగు)